ఒంటికాలిపై నిలబడి అవుట్ సోర్సింగ్ సిబ్బంది నిరసన

ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది

భిక్కనూరు, మార్చి 6 : తెలంగాణ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల పెంచాలని చేస్తున్న ధర్నా రెండో రోజుకు చేరుకున్నది. భిక్కనూరులోని సౌత్ క్యాంపస్‌లో బుధవారం అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ సభ్యులు, భారతీయ మోర్చా నాయకులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రవి, సిబ్బంది వేణు, శ్రీకాంత్, రాజు, నాగేశ్ తదితరులు మద్దతు తెలిపారు.

11న జాబ్ మేళా

కామారెడ్డి, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో టీఎస్‌కేసీ, ది టైమ్స్‌ప్రో సౌజన్యంతో యాక్సిస్, ఐసీఐసీఐ, మూనిటి స్మాల్ ఫైనాన్స్, ఎస్ బ్యాంక్‌లో శాశ్వత ప్రాతిపదికన నియామకాల కోసం ఈ నెల 11న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఏదైనా డిగ్రీ, బీటెక్‌లో 50 శాతం మార్కులు కలిగి ఉండి 1996-2003 మధ్య జన్మించి 28 సంవత్సరాలలోపు వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సోమవారం ఉదయం 10.30 గంటల్లోగా బయోడెటా, సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు టీఎస్‌కేసీ, ఆంగ్ల విభాగంలో లేదా బ్యాంక్ ప్రతినిధి కుమార్ 8106764653 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మహిళలను గౌరవించాలి

దోమకొండ/బాన్సువాడ టౌన్, మార్చి 6 : మహిళలను పురుషులు తమ తల్లిగా, చెల్లిగా చూడాలని, మహిళలను గౌరవించాలని సఖీ కేంద్రం అధికారిణి భారతి, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఎంపీడీవో రమేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, ఏపీఎం రాజు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని బస్‌డిపోలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. క్రీడా పోటీలను నిర్వహించగా ప్రతిభను కనబర్చిన మహిళలకు సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సరితాదేవి, డిపో సీఐ బన్సీలాల్, ఎంఎఫ్‌జీ కిష్టయ్య, హెడ్ క్లర్క్ జెస్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

గిరిజన బాలికల వసతి గృహంలో దోమల బెడద

బాన్సువాడ, మార్చి 6 : పట్టణంలోని బాలికల గిరిజన వసతి గృహంలో దోమల బెడద తో విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారు. వసతి గృహంలో ఎదుట గేదెలను కట్టి ఉంచడంతో వసతి గృహంలోకి దోమలు వస్తున్నాయని, విద్యార్థినులు జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

దవాఖానను పరిశుభ్రంగా ఉంచాలి

దవాఖాన సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

మహిళలను సన్మానిస్తున్న కలెక్టర్

- కలెక్టర్ జితేశ్ వీ పాటిల్
- జిల్లా ఏరియా దవాఖాన తనిఖీ
- వైద్య సేవలపై ఆరా

కామారెడ్డి, మార్చి 6 : దవాఖానతోపాటు పరిసరాలను శానిటేషన్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని వివిధ వార్డులను పరిశీలించారు. రోగులు వ్యర్థ పదార్థాలు చెత్త డబ్బాలోనే వేయాలని చెప్పారు. శానిటేషన్ ఏజెన్సీ పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌వో ప్లాంట్ నుంచి వచ్చే వృథా నీటిని ఇతర పనులను వినియోగించాలని చెప్పారు. కొత్త గదుల నిర్మాణం వద్ద ఉన్న ఇసుక, కంకరను తొలగించి రోడ్డును లెవెల్ చేయాలన్నారు. పనికి రాని వస్తువులను తీసివేయాలని సూచించారు. మార్చురీ గదిని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాజీవ్ నగర్‌లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాం సింగ్, వైద్యులు విజయలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మహిళా ఉద్యోగులు పురుష ఉద్యోగులతో సమానంగా సేవలందిస్తున్నారని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను సన్మానం చేశారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు ఇంటిని చక్కదిద్దినట్లే సమాజ మార్పునకు దోహదపడాలని సూచించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షుడు పోచయ్య, లక్ష్మణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

బాన్సువాడ రూరల్, మార్చి 6 : అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న తరుణంలో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో బషీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. మండలంలోని తాడ్కోల్‌లో ఉన్న నర్సరీని ఎంపీవో సత్యనారాయణరెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను క్షేత్రసహాయకుడిని అడిగి తెలుసుకున్నారు. జూన్ నాటికి మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. ఆయన వెంట ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్ ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

కామారెడ్డి, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని మంజీర కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం చేయడంతో ఒకరి ప్రాణం కాపాడినవారమవుతామని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పోలబోయిన సత్యం, కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, కోశాధికారి సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డైరెక్టర్ సురేశ్‌గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కామారెడ్డి బల్దియా సమావేశం

కామారెడ్డి, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని కామారెడ్డి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యులు పాల్గొనాలని సూచించారు.

వర్చువల్‌గా 'రైతునేస్తం' ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

భిక్కనూరు, మార్చి 6 : మండల కేంద్రంలోని రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'రైతునేస్తం' పేరిట సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సచివాలయం నుంచి బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళ, శుక్రవారం నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి రైతులు తమ సమస్యలను పరిష్కరించుకునే వెసులుబాటు ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, ఏడీఏ అపర్ణ, ఏవో రాధారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఆయా గ్రామాల ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి పది రోజుల జైలు శిక్ష

భిక్కనూరు,మార్చి 6 : మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ పది రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డికి చెందిన పాపన్నగారి సంతోష్ మంగళవారం రాత్రి మద్యం మత్తులో కొందరితో గొడవపడి తన ఆటోను నడిపి పట్టుబడినట్లు తెలిపారు. కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ ముందు హాజరుపర్చగా పది రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యంతాగి వాహనం నడపొద్దని ఎస్సై సూచించారు.

మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న పంచాయతీరాజ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న కుమార్

బాన్సువాడ రూరల్, మార్చి 6 : మండలంలోని బోర్లంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను నాయకులతో కలిసి పీఆర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమార్ బుధవారం ప్రారంభించారు. ఉపాధిహామీ ద్వారా మంజూరైన రూ.10లక్షల నిధులతో పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, నాయకులు జనార్దన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, బస్వయ్య, మైబూబ్, హైమద్, సాయిలు పాల్గొన్నారు.

గృహజ్యోతి జీరో బిల్లు అందజేత

బీబీపేట్, మార్చి 6 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లును లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యుత్ సిబ్బంది కలిసి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాకేశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీను, నర్సింహులు, బాబు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మాచారెడ్డి, మార్చి 6 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఏఎంవీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమర్షియల్ ట్యాక్స్ చెల్లించకుండా వాహనాలు నడుపుతున్న పలు వాహనాలకు జరిమానా విధించి సీజ్ చేశారు. కమర్షియల్ ట్యాక్స్ వాహనాదారులు రోడ్ ట్యాక్స్, ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహనాదారులకు సూచించారు.

నిజాయితీ చాటుకున్న విద్యార్థిని

ఫోన్‌ను అందజేస్తున్న విద్యార్థి

బాన్సువాడ, మార్చి 6 : పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో ఉంటున్న సహల్య బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నది. కామారెడ్డిలో బుధవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని తిరిగి ఆర్టీసీ బస్సులో వస్తుండగా విద్యార్థినికి సెల్ ఫోన్ దొరికిందని వసతిగృహం సంక్షేమాధికారిణి పరిగి గంగాసుధ తెలిపారు. విద్యార్థినికి సెల్‌ఫోన్ దొరుకగా ఫోన్లు రావడంతో తనకు దొరికిన విషయం విద్యార్థిని చెప్పడంతో ఫోన్ పోగొట్టుకున్న రాందాసు బాన్సువాడకు చేరుకున్నాడు. బాన్సువాడలోని వసతి గృహం వద్ద రాందాస్‌కు ఫోన్ అందజేసి నిజాయితీని చాటుకున్నది. విద్యార్థినిని అభినందించారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి

- బీఆర్ఎస్‌ను వీడిన వారి గురించి ఆలోచించవద్దు
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌షిండే

డోంగ్లీ, మార్చి 6: పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి చేయాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని వీడిన వారి గురించి ఆలోచించకుండా, రాబోయే ఎంపీ ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ హయాంలో కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, డోంగ్లీని మండలంగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. డోంగ్లీ నుంచి బీర్కూర్, బిచ్కుంద, మేనూర్‌కు, మద్నూర్ నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు వందల కోట్ల రూపాయలతో రహదారులు నిర్మించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి పరీక్షలు నిర్వహించినా.. ఎన్నికల కోడ్ కారణంగా ఫలితాలు వెల్లడించలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలోని ఉద్యోగాలకే నేడు కాంగ్రెస్ పాలకులు నియామక పత్రాలను అందజేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే రైతులు రాజులుగా బతికారని, ఇప్పుడు కరెంటు కష్టాలు తప్పవన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శశాంక్ పటేల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజయ్ పటేల్, బస్వంత్‌రావు వాగ్మారే, నాయకులు రాజు పాటిల్, హన్మంత్‌రావు పాటిల్, సూర్యకాంత్ పాటిల్, హన్మంత్‌రావు పాటిల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బల్దియా చైర్మన్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి, మార్చి 6: ఎన్నికలకు ముందు ఒక మాట.. అనంతరం ఒక మాట.. అన్నట్లుగా కాంగ్రెస్ పాలన ఉన్నదని, ఎల్ఆర్ఎస్ విషయంలో మోసం చేస్తే ప్రజలు క్షమించరని ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ఎలాంటి డబ్బులు లేకుండా చేస్తామని ప్రకటించారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక డబ్బులు కట్టాలని ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. ఈ విషయంలో తాము ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోనే నిరుపేదలు సుమారు 600 మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారు లక్షల రూపాయలు చెల్లించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, నీల కంఠం, తిరుపతి, ఇమ్రాన్, గంగాధర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామారెడ్డి వైస్ ఎంపీపీపై వీగిన అవిశ్వాసం

సభ్యుల గైర్హాజరుతో ఖాళీగా ఉన్న కుర్చీలు

రామారెడ్డి, ఫిబ్రవరి 6: వైస్ ఎంపీపీ ముత్తినేని రవీందర్‌రావుపై కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యులు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. రామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆర్డీవో జగన్నాథరావు ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి సభ్యులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో తీర్మానం వీగిపోయినట్లు అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం

ఎల్లారెడ్డిలో మౌనం పాటిస్తున్న న్యాయవాదులు

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 6: సీనియర్ న్యాయవాది కృష్ణారెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతికి ఎల్లారెడ్డిలో న్యాయవాదులు బుధవారం సంతాపం ప్రకటించారు. ఎల్లారెడ్డి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం విధులను బహిష్కరించారు. న్యాయవాదులు గోపాల్ రావు, శ్రీనివాస్ రావు, సతీశ్, సాయిబాబా, శ్రీకాంత్, నవీద్, సాయి ప్రకాశ్ దేశ్‌పాండే, పద్మ పండరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు నలుగురు గైర్హాజర్

పిట్లం, మార్చి 6: పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షకు బుధవారం నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయానందరెడ్డి తెలిపారు. 231 మంది విద్యార్థులకు గాను 227 మంది హాజరయ్యారని పేర్కొన్నారు.

జీరో బిల్లుల అందజేత

నిజాంసాగ్, మార్చి 6: మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో బుధవారం జీరో విద్యుత్ బిల్లులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఖాలిక్, నారాయణ, సిద్ధు, కృష్ణాగౌడ్, ట్రాన్స్‌కో అధికారులు ప్రమోద్, రామానాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ ప్రైమరీ పాఠశాలలో వీడ్కోలు సమావేశం

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పిట్లం, మార్చి 6: మండలంలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేసుకొని ఇతర పాఠశాలలకు వెళ్తున్నారని, బాగా చదివి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు నాగరాణి, శ్వేత, బస్వయ్య, కళావతి, సీఆర్పీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' సేవా కేంద్రం ప్రారంభం

సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో గంగాధర్

నిజాంసాగర్, మార్చి 6: నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎంపీడీవో గంగాధర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కోసం సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ తురబుల్ హక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ ఓటర్లను గుర్తించే బాధ్యత బీఎల్వోలదే'

మాట్లాడుతున్న తహసీల్దార్ గంగాసాగర్

సదాశివనగర్, మార్చి 6: డబుల్ ఓట్లను గుర్తించే బాధ్యత బీఎల్వోలపైనే ఉన్నదని తహసీల్దార్ గంగాసాగర్ అన్నారు. ఓటరు లిస్టును పకడ్బందీగా తయారు చేయాలని బీఎల్వోలకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన బీఎల్వోల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటరు లిస్టులో తప్పులు లేకుండా చూడాలన్నారు. డీటీ ఖాజా షరీఫ్, బీఎల్వోల మండల సూపర్‌వైజర్ లింగాపురం రాజు, ధర్మపురి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

'గురుకులాల్లో ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి'

పెద్ద కొడప్‌గల్, మార్చి 6: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సీనియర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని సీనియర్ ఉపాధ్యాయులు కోరారు. మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం వారు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయురాలు మీనాక్షి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్లు అమలు చేయక ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడంతో సుమారు పదివేల మంది సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు చైతన్య, లలిత, వాసవి, రంజిత, విజయలక్ష్మి, రజిత, శివ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పల్లె ప్రకృతి వనాలతో ప్రజలకు ఎంతో మేలు

మోడెగామలో పల్లె ప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో చందర్‌నాయక్

సదాశివనగర్, మార్చి 6: గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీఆర్డీవో చందర్ నాయక్ అన్నారు. మండలంలోని మోడెగామలో పల్లె ప్రకృతి వనం, విలేజ్ నర్సరీ, పాలీహౌస్, చేపల పెంపకాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీఆర్డీఏ మాట్లాడుతూ.. పల్లె ప్రకృతి వనాల్లో పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, అధికారులు శ్రమకు ఓర్చి మొక్కలను పెంచారన్నారు. ఎంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు చేపల పెంపకం, పాలీహౌస్‌లను ఏర్పాటు చేసుకునేందుకు ఐకేపీ ప్రోత్సహిస్తున్నదన్నారు. ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపీఎం రాజిరెడ్డి, సీసీలు గొర్రె రాములు, దర్ని ఆంజనేయులు, అబ్బ లింగం, కృష్ణాంజలి, నరేందర్ రెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సుల్తాన్‌నగర్‌లో పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నిజాంసాగర్/ సదాశివనగర్/ మాచారెడ్డి, మార్చి 6: నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను మాజీ జడ్పీటీసీ జయప్రదీప్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకాశ్, నాయకులు ప్రజాపండరి, షేక్ జమాల్, సాయిలు, బ్రహ్మం, అహ్మద్ హుస్సేన్, సుధ, రామూ రాథోడ్, చాంద్‌పాషా తదితరులు ఉన్నారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో వాటర్ ప్లాంట్ నుంచి బ్రహ్మంగారి ఆలయం వరకు రూ.పది లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కో- ఆప్షన్ సభ్యుడు ఇర్షాద్, మాజీ ఎంపీటీసీ శెకెల్లి త్రివేణీ రవీందర్, ఆకుల కృష్ణ, అజీమ్, గంగసాని సాగర్‌రెడ్డి, తిరుమల చక్రాధర్ గౌడ్, ఆకుల లింగం, ధర్మాజి రాజయ్య, మొసర్ల రాములు, ఆస శంకర్, తిరుపతి రాజేశ్వర్, షకీల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలంలోని సర్దాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నౌసీలాల్ ప్రారంభించారు. కా